# భారతీయ జనతా పార్టీ

(సెంట్రల్ ఆఫీస్)

11, అశోక్ రోడ్, న్యూ ఢిల్లీ – 110001

టెలిఫోన్ నెంబర్: 011-23005700; ఫాక్స్ : 011-23005787

తేదీ: జనవరి 02, 2014

## పత్రికా ప్రకటన

శ్రీ హర్దీప్ సింగ్ పురి గారు ఈ రోజు బీజేపీలో చేరారు. శ్రీ పురి గారు భారత విదేశాంగ శాఖ సేవలో 1974 లో చేరారు. ఆయన 39 సంవత్సరాల విశేష సేవలో విదేశాంగ, రక్షణ మంత్రిత్వ శాఖల్లో ఉన్నత స్థాయి అధికారికారిగా వ్యవహరించారు. ఆయన రాయబారి హోదాలో లండన్, బ్రసీలియాలలోను, ఐక్య రాజ్య సమితి యెక్క జెనీవా, న్యూ యార్క్ కార్యాలయాల్లో భారత స్థిర ప్రతినిధిగాను పనిచేశారు.

2011, 2012 సంవత్సరాల్లో భారత స్థిర ప్రతినిధి హోదాలో ఆయన భద్రతా మండలికి వెళ్ళిన భారత దౌత్య బృందానికి నాయకత్వం వహించారు. అక్కడ తీవ్రవాద వ్యతిరేక కమిటీకి ఆయన అధ్యక్షత వహించారు.

ఆయనను పార్టీలోకి ఆహ్వానిస్తూ, బీజేపి అధ్యక్షులు శ్రీ రాజ్నాథ్ సింగ్ గారు భవిష్యత్తులో పురి గారికి విదేశాంగ, భద్రత, వ్యాపార రంగాల్లో ఉన్న అనుభవాన్ని పార్టీ వినియోగించుకో గలుగుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేసారు.

బలమైన దేశాభిమానం కలిగిన పార్టీగా తాను అభిమానించిన పార్టీలో అధికారికంగా చేరడం తనకు చాలా సంతోషంగా ఉన్నదని శ్రీ పురిగారు అన్నారు. పార్టీకోసం పనిచేసే అవకాశంకోసం ఎదురు చూస్తున్నానని, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకుల కోరిక మేరకు ఏ పనినైనా చేపట్టడానికి సిద్ధమేనని ఆయన తెలిపారు.

**(ఇంజినీర్ అరుణ్ కుమార్ జైన్)**

*ఆఫీసు సెక్రటరి*